ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 22-07-2025 సమయం 1.10 P.M.

ముఖ్యాంశాలు

1. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసిన నేపథ్యంలో రేపు రాష్ట్ర వ్యాప్తంగా రవాణాశాఖ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
2. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు సాధ్యమేనని , పొరుగు రాష్ట్రం తమిళనాడులో దీన్ని అమలు చేస్తున్నారని బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
3. ప్రముఖ కవి రచయిత దాశరథి కృష్ణమాచార్య జయింతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు.
4. తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష - టెట్ ఫలితాలు ఈరోజు విడుదలయ్యాయి.

**RTC**

రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కింద ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళలు RTC బస్సుల్లో ఉచితంగా ప్రయాణం

చేశారు. ఈ మైలు రాయి సాధించిన నేపథ్యంలో రేపు రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపో లు, 341 బస్ స్టేషన్ లలో సంబరాలు , ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆర్టీసీలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సులు కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు , కండక్టర్ లు , శ్రామిక్‌లు, ఇతర సిబ్బందిని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ , ప్రయాణికుల భద్రత , ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు వెళుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

PN

**పొన్నం ప్రభాకర్**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు సాధ్యమేనని బీసీ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చడం అసాధ్యం అన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడులో రిజర్వేషన్లు పెంచి న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

డెస్క్

**దాశరథి కృష్ణమాచార్య జయంతి**

ప్రముఖ కవి , రచయిత, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నివాళులు అర్పిస్తున్నారు. మహబూబాద్ జిల్లా , చిన్నగూడూరు గ్రామంలో 1925 జులై 22న దాశరథి జన్మించారు. నిజాంకు వ్యతిరేకంగా సాగిన తొలి రైతు సాయుధ పోరాటంలో పాలు పంచుకున్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అనే నినాదంతో తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ ఇచ్చారు. నిజాంను ధిక్కరించినందుకు జైలు జీవితాన్ని అనుభవించారు. ఉపాధ్యాయుడిగా , పంచాయతీ ఇన్స్ పెక్టర్ గా , ఆకాశవాణి ప్రయోక్తగా పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ఆస్థాన కవిగా గుర్తింపు పొందారు. దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన రచనలు అందించిన మహాకవి అని కొనియాడారు. అక్షర యుద్ధం చేసి , ధిక్కార స్వరం వినిపించిన వైతాళికుడు దాశరథి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు అన్నారు.

డెస్క్

**దాశరథి కృష్ణమాచార్య పురస్కారం**

ప్రతిష్ఠాత్మక శ్రీ దాశరథి కృష్ణమాచార్య పురస్కారాన్ని 2025 సంవత్సరానికి ప్రముఖ కవి , వ్యాసకర్త అన్నవరం దేవేందర్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దాశరథి జయంతి సందర్భంగా ప్రభుత్వం ఈ సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది.

రవీంద్రభారతిలో ఈరోజు జరిగే కార్యక్రమంలో దేవేందర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అవార్డును బహూకరిస్తారు.

కరీంనగర్

**ఆలయ అక్రమాలు**

హన్మకొండ జిల్లాలోని మెట్టుగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన అక్రమాలపై తెలంగాణ రాష్ట్ర దేవాదాయ , ధర్మాదాయ శాఖ కమిషనర్ విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా దేవాదాయశాఖ హైదరాబాద్ ప్రాంతీయ ఉప కమిషనర్ కృష్ణప్రసాద్ ను నియమించారు. మెట్టుగుట్ట ఆలయంలోని అన్ని రికార్డులు, బీరువాలు సీజ్ చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. గతంలో పని చేసిన ఈవోల హయాంలో బ్యాంక్ ద్వారా నగదు ఉపసంహరణ , దాతలు ఇచ్చిన వెండి మాయం , తదితర అక్రమాలపైన విచారణకు దేవాదాయ శాఖ ఆదేశించింది. రెండు రోజుల్లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఈ అక్రమాలకు సంబంధించిన వివరాలు విచారణ అధికారికి అందించనున్నారు.

పీటీసీ వరంగల్

CBSE

విద్యార్థుల భద్రత కోసం - సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ CBSE, దాని అనుబంధ పాఠశాలలన్నింటిలో ఆడియో-విజువల్ రికార్డింగ్‌తో కూడిన హై-రిజల్యూషన్ CCTV కెమెరాలను ఏర్పాటు చేయాలని బోర్డు ఆదేశించింది. కొత్త

నిబంధనల ప్రకారం టాయిలెట్లు , వాష్‌రూమ్‌లను మినహాయించి ఎంట్రీ , ఎగ్జిట్ పాయింట్లు, కారిడార్లు, మెట్లు, తరగతి గదులు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, క్యాంటీన్లు, ఆట మైదానాలు వంటి స్థలాల్లో CCTV కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

ఎన్ఎస్‌డీ

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**వరంగల్ – కొత్త రేషన్ కార్డులు**

వరంగల్ జిల్లాలో ఈనెల 25వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు మండల కేంద్రాల్లో చేపట్టనున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో మాట్లాడిన కలెక్టర్.. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

వరంగల్

**టెట్ ఫలితాలు**

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష - టెట్ ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఈ ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30 మధ్య ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరిగాయి.

పరీక్షలు రాసిన వారిలో 33.89 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలను TG టెట్ అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు.

డెస్క్

**వాతావరణం**

రాగల రెండు రోజుల్లో రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ శాఖ విభాగం అంచనా వేసింది. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అన్ని జిల్లాల్లోనూ అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్ , కొమరంభీం ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి , ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చే సినట్లు కేంద్ర వాతావరణ శాఖ అధికారి డాక్టర్ జెనామణి తెలిటజేశారు.

**సౌండ్ బైట్ .. జెనామని**

పీఎస్

**ప్రాజెక్టులు**

ఎగువ నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో నాగార్జున ప్రాజెక్టులో నీటిమట్టం 570 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీ లు కాగా ప్రస్తుతం 257 టీఎంసీలకు చేరింది. ఎడమ కాలువతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాల నిమిత్తం మొత్తంగా 4 ,618 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు నిండటంతో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలంకు ప్రాజెక్టుకి జూరాల , సుంకేసుల జలాశయాల ద్వారా దాదాపుగా లక్ష 30 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దాదాపు 90 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా అడ ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు నుంచి 635 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

పిటిసి - నల్గొండ, ఆసిఫాబాద్

**భద్రాద్రి వర్షాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. వరద ముప్పు ఉండే ప్రాంతాల్లో ముందు జాగ్రత్తగా అవసరమైనంత మేరకు ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలని , ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణమే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని సూచించారు. మరోవైపు సీజనల్ వ్యాధులు కూడా వ్యాపించే ప్రమాదం ఉన్నందున, ప్రజల్లో అవగాహన పెంచేందుకు వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**ముఖ్యమంత్రి సమీక్ష**

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల భద్రతకు , నిరంతర సేవలు అందించేందుకు జిల్లా కలెక్టర్లు , అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

**ఎంఎస్ఎల్**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

**RTC**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కింద ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళలు RTC బస్సులలో ఉచితంగా ప్రయాణం చేశారు. ఈ మైలురాయి సాధించిన నేపథ్యంలో రేపు రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోలు , 341 బస్ స్టేషన్ లలో సంబరాలు , ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు నిచ్చారు. ఆర్టీసీలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సులు కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు , కండక్టర్ లు, శ్రామిక్ లు, ఇతర సిబ్బంది అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

PN